# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 27 మార్చి, 2022.**

2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వహణపై కాగ్ (కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) నివేదిక ఇచ్చిన నేపథ్యంలో వాస్తవాలను ప్రజలకు వివరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

శాసన సభ అనుమతి లేకుండా 1 లక్షా 10వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసినట్లుగా కాగ్ పేర్కొన్నది. ఇందులో 48 వేల కోట్లకు ఎటువంటి ఖర్చులు చూపలేదు. ఇటువంటివి గత ప్రభుత్వంలోనూ జరిగాయి. ఇది అసాధారణమని కాగ్ నివేదిక పేర్కొన్నది. ఇప్పుడు అవే కొనసాగడం ఏ విధంగానూ సమర్థనీయం కాదు. ఇటువంటి పద్దతుల్లో ఖర్చులు నిర్వహించడం ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించరాదు. కావున ప్రభుత్వం చేసిన ఖర్చులపై పూర్తి వివరాలు వెల్లడించాలని సిపిఐ(యం) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి